PRAJA SANKALPAM సోమవారం, 19 అక్టోబరు 2026 మారో ప్రజా సంకల్పం 3

ఈనాడు పచ్చపాతం!

అరాచకాలకు వత్తాసు

టీడీపీ దౌర్జన్యాలు కనిపించవా.. ప్రజాస్వామ్యంపై దాడులు వినిపించవా?

కడపలో నామినేషన్ కేంద్రాల వద్ద దాడులు

కడప కార్పొరేషన్‌లోని నామినేషన్ కేంద్రాల వద్ద వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు, నాయకులపై దాడులు జరిగిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగించాయి. గాంధీనగర్ నామినేషన్ కేంద్రం వద్ద కర్రలతో దాడులు చేయడం, అభ్యర్థుల చేతుల్లోని పత్రాలను లాక్కోవడం, మహిళా అభ్యర్థులపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. మాజీ కార్పొరేటర్ కుమారుడు మురాద్‌పై కత్తితో దాడి జరిగినట్లు పార్టీ శ్రేణులు వెల్లడించాయి. మాజీ డిప్యూటీ మేయర్ తన బంధువును నామినేషన్ వేయించేందుకు తీసుకెళ్లిన సమయంలో ఆయనపైనా దాడి జరిగినట్లు తెలిపాయి. నామినేషన్లు వేయడానికి వస్తే చంపేస్తామంటూ బెదిరింపులు చేసిన ఘటనలూ వెలుగులోకి వచ్చాయి. ఇంతటి పరిణామాలు జరిగినా వాటిని విస్మరించి ఏకగ్రీవాల గురించి రాయడమేనా పత్రికేయ బాధ్యత?

కడపలో నామినేషన్లు వేయడానికి వెళ్తున్న YSRCP అభ్యర్థులను అడ్డుకున్న టీడీపీ మూకలు



ఏ నా కొ.డైనా నామినేషన్ వేయమను చూద్దాం అంటూ కడప ఎమ్మెల్యే భర్త వార్నింగ్



కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి మేనల్లుడు మనోజ్ రెడ్డి దాష్టీకం... రాళ్ల దాడి



కడపలో మాజీ డిప్యూటీ మేయర్ తనయుడు మురాద్ బాషాకు కత్తి పోట్లు



నిరసన చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అరెస్టు



కడప గాంధీనగర్ నామినేషన్ సెంటర్ వద్ద నామినేషన్ వేసేందుకు వెళ్లిన శాంసన్ పై టీడీపీ గూండాల దాడి

